DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, నవంబర్ 17, 2025



## మంత్రి ని కలిసిన మాజీ కార్పొరేటర్

**బోడుప్పల్,నవంబర్ 16,(డిడి9 వార్త):**

తెలంగాణా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి వివేక్ వేంకట స్వామి ని ఆదివారం తన నివాసంలో బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు

ఈ కార్యక్రమంలో రాహుల్ , సత్యం చారి తదితరులు పాల్గొన్నారు



# గుట్టుగా తోలేస్తున్నారు

2లో

- అధికారుల కను గప్పి ఇసుక అక్రమ రవాణ
- ఇసుక మాఫియా అరాచకం
- అధిక ధరలతో అమ్మకం
- ఇసుక కొరత తో నిలిచిపోయిన నిర్మాణాలు
- గగ్గోలు పెడుతున్న ఇందిరమ్మ లబ్ధిదారులు
- గోదావరి చెంతే అయిన ఇసుక చింతే
- అధికారుల పర్యవేక్షణా లోపం
- అక్రమార్కుల ఇష్టా రాజ్యం
- ట్రక్కు ఐదు వేలు టిప్పర్ కి ఇరువై ఐదు వేలు వసూళ్ళు
- పేదిళ్ళు నిర్మాణం కలగానే మి గులుతున్న వైనం

## వామపక్షాలు ఏకమైతేనే ప్రజా హక్కుల సాధన : సిపిఐ నేతలు




6లో



5లో

## మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలి



# గుట్టుగా తోలేస్తున్నారు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకి గూడు కల్పించాలనే సదుద్దేశంతో ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం పేదవాడికి అందని ద్రాక్ష లాగా తయారైంది,ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడానికి ఇసుక కొరత కారణంగా ఎక్కడ ఇల్లులు అక్కడనే ఆగిపోయాయి చెంతనే ఉన్న ఇసుక ర్యాంపు కూడ ప్రభుత్వ అనుమతులు లేని కారణంగా అక్రమర్కులకి అడ్డాగా మారిపోయింది. వారు అనధికారకంగా తోలుతు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోంది అయినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల,వాళ్ళ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.దీంతో వారు పెట్టిందే రేట్ అయ్యింది,అందుకే ఇప్పడు ఇసుక రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి,పేదోడి కల పై ఇసుక మాఫియా చేస్తున్న అరాచకానికి అడ్డుకట్ట వేసే దిశగా అటు రెవిన్యూ శాఖ కానీ ఇటు మండల అభివృద్ధి అధికారులు కానీ చర్యలు తీసుకోక పోవడం గమనార్హం

**భద్రాచలం నవంబర్ 15 ( డిడి9 వార్త )**

ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం పట్టణానికి ఆనుకుని గోదావరి నది ప్రవహిస్తున్నప్పటికీ, స్థానిక ప్రజలు ఇసుక కొరతతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక కొనాలంటే సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఇసుక కొరతను తీర్చి, ప్రజలకు మేలు చేయాలని స్థానిక ప్రజలు ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుకను అందిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ ప్రకటన భద్రాద్రిలో ఆచరణకు నోచుకోవడం లేదు. భద్రాచలం ఏజెన్సీ వాసులకు ఇసుక దొరకక ఇళ్ల నిర్మాణం ఒక సవాలుగా మారింది. ఇక్కడ ఇసుక సొసైటీలను ప్రారంభించకపోవడంతో సామాన్యులకు అందుబాటులో ఉండటం లేదు. ఇదే అవకాశంగా తీసుకుని ఇసుక మాఫియా దొడ్డిదారిలో ఇసుకను తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తోంది.

గతంలో భద్రాచలం చెంతనే ఉన్న పురుషోత్తపట్నం (తెలంగాణ పరిధిలో) ఇసుక ర్యాంపును ప్రభుత్వం గిరిజన సొసైటీలకు అప్పగించింది. అయితే, ర్యాంపు నిర్వహణలో అవకతవకలు జరిగాయని, సొసైటీ సభ్యులకు ఆదాయం న్యాయంగా అందలేదనే విమర్శల నేపథ్యంలో... ఏజెన్సీలోని చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఇసుక ర్యాంపులకు అనుమతి ఇచ్చినా భద్రాచలంలో మాత్రం ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఐటీడీఏ, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం దీనికి తోడవడంతో ఈ సమస్య పెనుభూతంగా మారింది.

**ఆకాశాన్నంటుతున్న ఇసుక ధరలు**

గోదావరి చెంతనే ఉన్నప్పటికీ భద్రాచలంలో ఇసుక కొరత ఉండటంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా ధరలను పెంచి అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం భద్రాచలంలో అక్రమంగా ఒక ట్రక్కు ఇసుకను రూ. 4 వేల నుంచి 5 వేలకు, టిప్పర్‌ను రూ. 25 వేల వరకు వసూలు చేస్తున్నారు. దీంతో భవన నిర్మాణంలో ఎక్కువ ఖర్చు ఇసుకకే పెట్టాల్సి వస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'మన ఇసుక మన వాహనం' పేరుతో స్థానికంగా ఇళ్ల నిర్మాణానికి ఇసుకను రూ. 2500 నుంచి రూ. 3వేలకు అందించేవారు.

భద్రాచలం పట్టణంలో సుమారు పది వేల మంది కార్మికులు భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇసుక కొరత, అధిక ధరల కారణంగా ఇళ్ల నిర్మాణాలు మందగించడంతో వలస, స్థానిక ఆదివాసీలతో పాటు ఈ రంగంపై ఆధారపడిన కార్మికులంతా ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే భద్రాచలంలో ఇసుక ర్యాంపులకు అనుమతి ఇచ్చి, సొసైటీల ద్వారా ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని, తద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడంతో పాటు భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లభిస్తుందని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.









# మేడారంపై ఓ ప్రత్యేక ఫోకస్!

- ఆదివారం రోజుజాతరంతాకలి దిరిగిన మంత్రి సీతక్క,
- పూర్తి దశకు చేరిన గద్దెలు, ప్రహరి గోడ,,
- బుధవారం ప్రహరీపై స్తంభాల పనులు ఓపనింగ్,,
- మంత్రికి,,కలెక్టర్ వివరించిన ఆర్ అండ్ బి, ఈ ఈ,,
- సంతృప్తివ్యక్తంచేసిన సీతక్క, కలెక్టర్,,

**ఏటూరునాగారం ఏజెన్సీ నవంబర్ 16 (డి డి 9 వార్త)**

మహజాతర సమీపిస్తుంది భక్తుల యద్దీపెరుగుతుంది మంత్రిసీతక్క జాతర పనులపై ప్రత్యేక దృష్టిపెట్టారు, ఈక్రమంలో ఆదివారం మేడారాన్ని సందర్సించారు పనులు ఏ మేరకు అయినాయె పరిశీలించుటకు గద్దెల ప్రాంతం, జంపన్నవాగు ప్రదానరోడ్డు ఏరియాలలో పర్యటించి పరశీలించారు అదివారం భక్తులరద్దీ భాగాన ఉంటదని తెల్సినప్పటికి పర్యటించడం ప్రాదాన్యతచేకూరింది, కిటకిటలాడిన భక్తులనడుమ రావడం భక్తులకు కూడు కున్న చూడటం, కలూసుకోవడం ఎంతొ అదృష్టంగా బావించారు, మంత్రికి,కలెక్టర్ దివాకర్ టి ఎస్ కు పనుల వివరాలను ఆర్ అండ్ బి ఈ,ఈ సురేష్ బాబు వివరించారు చాలా ఓపికగా పనులపై తెలపడంతొ మంత్రిసీతక్క సంతృప్తిని వ్యక్తం చేశారు,

**ఎల్లుండి ప్రహరీపై స్తంబాలు నిలబెట్టడం,,ఓపనింగ్!!**

పనులు ఓవిదంగా చెప్పాలంటె పూర్తిదశకు వచ్చాయి ఎల్లుండి బుధవారం ప్రహరీపై స్తంబాలను నిలబెట్టనున్నారు. అందుకే మంత్రిసీతక్క స్తంబాల వద్దకొబ్బరికాయలు కొట్టారు, కలెక్టర్ ,పూజారులు సంఘం అద్యక్షులు జగ్గారావు, ఈ ఈ ,పసుపు,కుంకుమలు పెట్టారు, ఎల్లుండి ప్రారంబం ఉందికథా అని ఈ ఈ తొలపడంతొ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు ఎంతగొప్పవిషయం తెలిపారని సంబరపడ్డారు, ఆరోజు హడా ఉడి ఉంటుంది కథానిక ముందేమీకు తెలపడం బాధ్యతని చెప్పారు, రెండు,మూడు రోజుల్లో గద్దెలపై గిల్స్ కూడ ఏర్పాటు చేయనున్నారు గిల్స్ కూడ హైద్రాబాద్ కు వచ్చాయి అనుతెలపడం శుభసూచకంగా ఉందని మంత్రి అన్నారు,


**రోడ్డుపనులకు శంఖుస్తాపన!!**

జంపన్నవాగు వద్దపనులును పరశీలించారు, జంపన్నవాగును అభివృద్ధి చేస్తున్న క్రమంలొ రోడ్డువిస్తరణ జరుగుతుంది, దీంతొ కొబ్బరికాయకొట్టారు, ఈరోడ్డుషమస్య ప్రదానంగా మారింది విస్తరణతొ ప్రదానఘట్టం పూర్తయినట్లుందన్నారు, ఊరట్టం స్తూపం నుంచి మేడారం ఊరిచివరకు వెడల్పు కావడం లక్షలాది మంది భక్తులకు వెసులుబాటుకలిగిందన్నారు, మంత్రి వెంబటి పోలీసు అధికారులు కాంగ్రేసునాయకులు దేవాదాయ అధికారులు ఆర్ అండ్ బి అదికారులు, పూజారులు ఉన్నారు.

# లక్కీ డ్రాలో రూ.2116 కే కూపన్ కట్టు.... 15లక్షల ఇళ్లు పట్టు

- ఇంటి ఓనర్ వినూత్న ఆఫర్ తో భారీ ఎత్తున కూపన్లు కొనుగోలు చేస్తున్న ఆశావాహులు
- లక్కీ డ్రా పేరుతో అమాయక ప్రజలకు గాలం వేస్తున్న సదరు ఇంటి యజమాని
- పోలీస్ స్టేషన్కు చేరిన ఈ లక్కీ డ్రా వ్యవహారం




**బోనకల్,నవంబర్ 16,(డీడీ9 వార్త):**

సొంతిల్లు అనేది ప్రతి ఒక్కరి కల చిన్నదో పెద్దదో ఓ ఇల్లు సొంతంగా కట్టుకోవాలని సాధారణ మధ్యతరగతి ప్రజలు భావిస్తారు. తమకు ఉన్న సంపాదనలో కొద్ది భాగం ఇల్లు కోసం రూపాయి రూపాయి కూడబెట్టి ఇల్లు కట్టుకునే ప్రయత్నం చేస్తారు.ఇపుడున్న పరిస్థితుల్లో సొంతిల్లు సమకూర్చుకోవడం మధ్యతరగతి ప్రజలకు భారంగానే మారింది. పట్టణాల్లో అయితే పెరిగిన ధరలతో సొంత ఇల్లు కలగానే మారింది. అయితే మండల పరిధిలో ఓ ఇల్లు ఓనర్ వినూత్న ఆఫర్ తో.. ముందుకు వచ్చాడు. మండలంలో లక్కీ డ్రా పేరుతో ఇళ్ల అమ్మకాలు చేస్తున్నారు, మండల పరిధిలోని లక్ష్మిపురం గ్రామంలో 100 గజాల్లో నాలుగు గదుల ఇల్లు రూ 15 లక్షలు విలువగల ఇల్లు అమ్మేందుకు లక్కీ డ్రా ఏర్పాటు చేశారు,నిర్వాహకులు.రూ 2116/చెల్లించి లక్కీ డ్రా లో పాల్గొనాలనీ ఆఫర్ పెట్టారు, జనవరి 14 2026 వ తేదీ రోజున డ్రా తీస్తామని ప్రకటించారు. అయితే ఈ ఆఫర్ ను నమ్మి కొందరు డబ్బులు చెల్లించి డ్రా కూపన్ తీసుకుంటున్నారు. దీనిని పబ్లిసిటీ చేసుకునేందుకు సదరు ఇల్లు ఓనరు సోషల్ మీడియాలో పలు గ్రూపుల్లో పోస్టు పెట్టడంతో మండల వ్యాప్తంగా తీవ్రంగా చర్చనీయాంశంగా మారింది.ఈ వ్యవహారం కాస్తా స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు చేరింది.

**లక్కి డ్రాల నిర్వహణ చట్టరీత్యా నేరం**

**ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్సై పొదిలి వెంకన్న**

అమాయక వినియోగదారులకు అరచేతిలో వైకంఠం చూపిస్తామని అబద్దాలు చెప్పి లక్కీ డ్రా,బంపర్ డ్రాల పేరు చెప్పి మోసం చెయ్యాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న డిడి9 వార్తతో తెలిపారు.మండల పరిధిలోని కొందరు వినియోగధారులను మోసం చేసేందుకు లక్కీ, బంపర్ డ్రా లు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందనీ తెలిపారు,తమ అమ్మకాలను విచ్చలవిడిగా పెంచుకోవడానికి ఈ డ్రా ల పేరిట మోసం చేసేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎక్కడైన, ఎవ్వరైన ఇలాంటి లక్కీ, బంపర్ డ్రాలు నిర్వహించిన తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.డ్రా నిర్వాహకుల మాయమాటలకు మోసపోవద్దని అన్నారు. ఈ లక్కి డ్రాల నిర్వహణ చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాలున్నాయని ఆయన వెల్లడించారు. ఇలాంటి డ్రాల నిర్వాహకులు ప్రజల వద్ద తమ టార్గెట్ డబ్బులను గుంజి పారిపోవడం, ఐ.పీ పెట్టడం చేస్తారని ఎస్సై తెలిపారు.అందుకే ప్రజలు ఇలాంటి మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



# సూక్మా జిల్లాలో తుపాకుల మోత

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :**

మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ తగిలింది, చత్తీస్గడ్ అడవుల్లో మరోసారి తుపాకుల మోత మోగింది, తాజాగా సూక్మా జిల్లాలో మావోయిస్టులు పోలీసులకు మధ్య భారీ ఎన్కౌంటర్ చోటుచేసుకుంది. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం తెలిసిన వివరాలు ప్రకారం, చింత గుఫా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కరిగుండం అటవీ ప్రాంతంలో ఆదివారం ఉదయం పోలీసులకు మావోయిస్టులకు మధ్య భారీ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఈ ఎన్కౌంటర్లో ఇప్పటికే ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు సంఘటన స్థలం నుంచి ఆయుధాలు పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క

**తాడ్వాయి (నవంబర్ 16 డిడి 9 వార్త ):-**

మండలంలోని బయ్యకపేట గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ కంది లింగయ్య కుమారుడు కంది మనోహర్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి , ధైర్యం చెప్పి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని , ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,

గ్రామ కమిటీ నీరేటి సంపత్ , గోవర్ధన్ రెడ్డి , వేణుగోపాల్ రెడ్డి , సేలందర్ రెడ్డి గొలి స్వామీ చందా గోపాల్ రావు , కల్వల సమ్మయ్య , మడకం శోభన్ , చందా నవీన్ , పిట్టల సాంబయ్య , ముషిక సురేష్ , ముషిక సమ్మిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.







ఆకాశాన్నంటిన

# కూరగాయల ధరలు..

- **చుక్కలు చూపిస్తున్న వ్యాపారులు..**
- **తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మధ్య తరగతి ప్రజలు.**

**మణుగూరు.నవంబర్16, (డీడీ9 వార్త):**

జిల్లా వ్యాప్తంగా కూరగాయల ధరలు ప్రస్తుతం ఆకాశాన్ని చూస్తున్నాయి.మణుగూరు మార్కెట్ లో సైతం కూరగాయలు కొనే పరిస్థితి లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరల పెరుగుదల తో మధ్య తరగతి ప్రజల పై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పలురకాల కూరగాయలు కే జి 120రూపాయలు పైనే పలుకుతుండడం గమనార్హం. మొన్నట్లో వచ్చిన మొంథా తుఫాన్ కారణంగా కూరగాయల తోటలు ధ్వంసం అవడం మరో వైపు కార్తీక మాసం అవడం వలన ధరలు విపరీతంగా పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నా వినియోగదారులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిక్కుడు కాయలు,బీర కాయలు,వంకాయలు, టొమాటో,పచ్చిమిర్చి లాంటి సాధారణ కూరగాయలు కూడా మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్ష లా మారాయి.

## అధికారుల నిర్లక్ష్యంతో మైనారిటీ విద్యార్థులు అన్యాయం

- **మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 16, డీడీవార్త**

అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దూరమవుతున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకారవేతనాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవడానికి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 1.50 లక్షలు పట్టణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు 2 లక్షల ఆదాయ పరిమితి గతంలో ఉండేదని, 2022 లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ, ఎస్టీ మాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లోని మైనారిటీ విద్యార్థులకు కూడా పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆదాయ పరిమితిని 2 లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చెయ్యడం జరిగిందని, అయినప్పటికీ ఈపాస్ పోర్టర్ లో విద్యార్థులు ఉపకార వేతనాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేటప్పుడు 1.50 లక్షల ఆదాయ పరిమితి ఉన్న వారికి ఆన్లైన్ స్వీకరించడం లేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి జరిగిన పొరపాటును సరిదిద్దుకొని 1.50 లక్షలు ఉన్న ఆదాయ పరిమితిని అర్హులుగా ప్రకటిస్తూ వెంటనే ఈపాస్ పోర్టల్ లో మార్పులు చేసి గడువు తేదీని 10 రోజులు పొడిగించాలని కోరారు.

# లక్ష్మీ నగర్ కాలనీలో ఒరిగిన విద్యుత్ స్తంభం

- **పొంచి ఉన్న ప్రమాదం**
- **ఇంటి మీదికి వచ్చిన విద్యుత్ వైర్లు**
- **చెయ్యేస్తే అంది ప్రాణాలు పోయే పరిస్థితి**
- **ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని**
- **వినియోగదారుడు వెంకట్ విజ్ఞప్తి**
- **రెండు రోజుల్లో విద్యుత్ స్తంభాన్ని సవరిస్తాం**
- **ములుగు లైన్మెన్ రవీందర్**

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :** ములుగు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నగర్ కాలనీలో వేసిన 11 కెవి విద్యుత్ స్తంభం ఒకవైపు వంగి పోవడంతో పెను ప్రమాదం జరగనుంది. విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని అధికారులను కోరినప్పటికీ పట్టించుకోవడంలేదని వినియోగదారుడు వెంకట్ ఆరోపించారు. బిల్డింగ్ పై నుండి చేయిస్తే అందే స్థితిలో ఉండి ప్రాణాంతకంగా విద్యుత్ వైర్లు మారాయని ఆయన ఆవేదన చెందారు. తమ సమస్యను పరిష్కరించాలని చాట్ బాట్ యాప్ ద్వారా రెండుసార్లు ఫిర్యాదు చేసినా కూడా అధికారులు స్పందించడం లేదని, దాటేసే ధోరణిలో సమాధానం చెబుతున్నారని అన్నారు. విద్యుత్తు లైను ఏర్పాటులో అధికారులు కొంత అక్రమాలు చేస్తున్నారంటూ ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే విద్యుత్ స్తంభాన్ని సరిచేసి తమకు ప్రాణాపాయం జరగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

**రెండు రోజుల్లో సవరిస్తాం**

**- లైన్మెన్ రవీందర్**

లక్ష్మీ నగర్ కాలనీలో ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని రెండు రోజుల్లో సవరిస్తామని లైన్మెన్ రవీందర్ తెలిపారు. ఒరిగిన విద్యుత్ స్తంభంతో ప్రమాదం ఉందనే విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ప్రస్తుతం కాలనీకి 60 కే.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు అయిందని, విద్యుత్తు పోలు వేసి వైర్లు గుంజమని, ఇంకా విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేదని ఆయన వివరించారు.







# జవహర్ నగర్ మోడల్ స్కూల్ లో విద్యార్థుల ఆందోళన

- **సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల డిమాండ్**
- **స్పందించిన డిఈవో సిద్ధార్థ రెడ్డి, తహసిల్దార్ గిరిబాబు**
- **సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీ**

**డీడీ9 వార్త, ములుగు బ్యూరో :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ మోడల్ స్కూల్ హాస్టల్ లో విద్యార్థులు ఆందోళన చేశారు. విద్యార్థుల రక్షణ కొరకు సెక్యూరిటీ కరువైందనీ, సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు అధికారులకు మొరపెట్టుకున్నారు. సమాచారం అందుకున్న వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు ములుగు జిల్లా విద్యాశాఖ సిద్ధార్థ రెడ్డి పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు తెలిపారు.

కావలసిన కనీస సౌకర్యాలు లేవని విద్యార్థినులు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. పాఠశాలలో తాగడానికి త్రాగునీరు లేక దాహంతో అల్లాడుతున్నామని విద్యార్థినిలు అన్నారు. విద్యార్థులకు రక్షణ చర్య లేకపోవడంతో భయాందోళనల నడుమ కొట్టుమిట్టాడుతున్నారు. విద్యార్థులు

నాలుగు నెలలుగా ఏఎన్ఎం లు అందుబాటులో లేరని తెలిపారు. ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు ఏఎన్ఎం అందుబాటులో లేకపోవడంతో నాలుగు నెలలుగా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు పేర్కొన్నారు.

# మెగా జాబ్ మేళాలో 374 మందికి కారుణ్య నియామక పత్రాలు పంపిణీ

- **రామగుండం–1 ఏరియాలో 26 మందికి నియామక పత్రాలు**



**పెద్దపల్లి,నవంబర్ 16(డీడీ9 వార్త):**

సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో భాగంగా సంస్థకు చెందిన అన్ని ఏరియాలకు సంబంధించి మొత్తం 374 మంది ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రతి ఏరియాకు చెందిన ఒక్కో అభ్యర్థికి ముఖ్య అతిథులైన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సింగరేణి సీ.ఎం.డి బలరాం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం మిగతా అభ్యర్థులకు జిఎం (పర్సనల్ అండ్ సి.ఎస్.ఆర్) జి.వి. కిరణ్ కుమార్, జిఎం (పర్సనల్-ఈ ఈ అండ్ ఆర్ సి) ఏ. మురళీధర్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామగుండం-1 ఏరియాకి చెందిన వివిధ గనులు, డిపార్ట్మెంట్ల మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులలో 26 మందికి (10 మంది మహిళలు, 16 మంది పురుషులు) కారుణ్య ఉద్యోగ నియామకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ,సి.ఎం.డి బలరాం నాయక్, ఎస్సీసీఎల్ డైరెక్టర్లు, కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీ, ఏఐటీయూసీ అధ్యక్షులు శ్ర సీతారామయ్య ఐ.ఎన్.టి.యు.సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా జీఎం శ్రీ శాలెం రాజు, కార్పొరేట్ పర్సనల్ డిపార్ట్మెంట్కు చెందిన జీఎంలు, డీజీఎంలు, డిప్యూటీ మేనేజర్లు మరియు ఏరియాల నుంచి పర్సనల్ అధికారులు పాల్గొన్నారు. మెగా జాబ్ మేళాలో నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థుల కుటుంబాలు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# నేడు చలో ఢిల్లీ కార్యక్రమం ఢిల్లీ కి బయలుదేరిన ములుగు జిల్లా దళిత ఆదివాసీ తెగల ప్రజలు

- **దేశంలో 30 కోట్ల దళితుల ఆత్మ రక్షణకే పోరాటం**
- **మాదిగ దండోరా జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ,**




**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**
ఎమ్మార్పీఎస్ /మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణమాదిగన్న నేతృత్వం లో 17 నవంబర్ 2025, దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున జంతర్ మంతర్ వద్ద జరుగు దేశవ్యాప్త దళితుల ఆత్మగౌరవ మహాసభ విజయవంతం చేయుటకు ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా, దళిత ఆదివాసీ ఐక్యవేదిక ముఖ్య నేతలు కార్యకర్తలు ఢిల్లీకి రైల్ తెలంగాణ ఎక్స్ ప్రెస్ లో వెళుతున్న ఈ సందర్భంగా మాదిగ దండోరా జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ మాట్లాడుతూ..... మనదేశంలో 30. కోట్ల మంది దళితుల ఆత్మ గౌరవం రక్షణ హక్కులకై. ఎమ్మార్పీఎస్. నిర్మాణంలో ఆకలినైన బరిస్థాం కానీ అవమానాన్ని సహించం నినాదాన్ని మన దళిత అణగారిన వర్గాల అండగా ఉద్యమించాల్సిన బాధ్యత మన మాదిగ దండోరా పై నెట్టబడిందని పేర్కొన్నారు.

గత నెల 7 వ తేదిన భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గావాయ్ పైన దాడి చేయడమట్టే దేశం ఉన్న ధర్మలా పేరుతో విశ్వశాల పేరుతో నిన్న వర్గాలపై రోజు వివిధ రూపాలలో దాడులు పెరుగుతున్నాయని నెమలి ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ దేశంలో రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటారో. వారి వారి సొంత దర్మలా ప్రకారం బ్రతుకుంటూ కుల మాతమతాల రూపూమాపె వివాహాల లో ధర్మ జోక్యం చేసుకొని ఇప్పటికే వేలాది మంది దళిత బిడ్డలను ధర్మం పేరుతో పొట్టన పెట్టుకున్నారని ఈ దేశ రాజ్యంగా హక్కుల ప్రకారం 78సంవత్సరాల అవుతున్న ఇంక మన దళితుల పై జరుగుతున్న దాడులను సహించ లేకనే రాజ్యంగా హక్కుగా దేశ భక్తులు దేశ ద్రోవుల యుద్ధంలో ఎమ్మార్పీఎస్. మన దేశ రజాదను నడిబొడ్డున జరుగు దళితుల ఆత్మ గౌరవ బహిరంగ సభ ను జయ ప్రధం చేసుకోవాల్సిన బాధ్యత మన ఎమ్మార్పీఎస్ అధినేత పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ నేతృత్వంలో జరుగు దళితుల ఆత్మగౌరవ బహిరంగ సభ తో పాలకుల మీద యుద్ధం చేయాల్సిన బాధ్యత దళితుల అందరి పక్షాన ఎమ్మార్పీఎస్ పై నెట్టబడిందని. మాదిగ దండోరా జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ అన్నారు. చలో ఢిల్లీకి బయలు దేరిన ఎమ్మార్పీఎస్ నేతలు నాయకులు ఆదివాసి నాయక పోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ విద్యార్థి విభాగం స్టేట్ ఇంచార్జ్ (ఉస్మానియా) ఉనేని మధు నాయకపోడ్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు వావిలాల స్వామి, మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి ఏంపెల్లి శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ మాదిగ, ఉద్యోగుల సమాఖ్య ఎంఈయఫ్ ములుగు జిల్లా నాయకులు వావిలాల చందర్ రావు, ఎమ్మార్పీఎస్ ములుగు మండల నాయకులు పసుల కృష్ణ మాదిగ, గోవిందరావు పేట మండల అధ్యక్షులు యనగందుల మొగిలి మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్, నూగూర్ వెంకటపూర్ మండల అధ్యక్షులు వేల్పుల వెంకటేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య ములుగు జిల్లా నాయకులు వావిలాల చందర్ రావు, ఎమ్మార్పీఎస్ కొగిల మల్లికార్జున్, యాసం రమేష్ మాదిగ, తో తదితర నాయకత్వం. పాల్గొని డిల్లీకి పే వెళ్ళినారు.

# మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలి

- **ప్రతి విద్యార్థికి రూ. 25 ల తో మూడు కోడిగుడ్లు అందించడం సాధ్యమవుతుంది,**
- **సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రైవేట్ పరం విరమించుకోవాలి**
- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్**



**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**
తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వాజేడు మండలం సమావేశం అల్లి అమృత అధ్యక్షతన జగన్నాధపురం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికుల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంబించడం సరి అయింది కాదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం నెలకు 600 రూపాయలు వేతనం చెల్లిస్తూ చేతులు దులుపుకోవడం ఏం న్యాయము అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచుతామన్న పదివేల రూపాయల వేతనాల పరిస్థితి ఏమిటి అన్నారు. అలాగే వంట కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న మెనూ చార్జీలు మార్కెట్ ధరలకు అనుకూలంగా లేనందున మెనూ సరిగ్గా అమలు చేయడం సాధ్యం కాదు అన్నారు ప్రతి విద్యార్థికి తరగతితో సంబంధం లేకుండా 25 రూపాయలు చెల్లిస్తేనే రెండు కూరలు మూడు కోడిగుడ్లు అందించడం సాధ్యం అవుతుంది అన్నారు. అలాగే బిల్లులు వంట బిల్లులు గాని వేతనాలు కోడిగుడ్ల బిల్లులు మొత్తం కూడా 8,,9,,నెలలు పెండింగ్లో ఉంటే కార్మికులు ఎలా పనిచేయాలి అన్నారు అదీగాక కేసీఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన అల్పాహారానికి సంబంధించిన బిల్లులు 9 నెలలుగా ఈ ప్రభుత్వం చెల్లించకపోవడం మూలాన అప్పుల పాలు ఆయన కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు,, కనుక కేంద్ర ప్రభుత్వం అలాగే ఈ సమస్య ఎంత జటిలమై ఉన్నదో ఎంత ఇబ్బందికరమైన వాతావరణంలో ఉన్నదో ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు విద్యాసంస్థలు పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి ఈ విషయం తెలుసు అయినా నాణ్యమైన భోజనాలు అందించాలని ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు,, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి మధ్యాహ్న భోజన వంట కార్మికులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా మూడే నాగమణి ప్రధాన కార్యదర్శిగా టేకుల సంతోష్ లతోపాటుగా ఆరుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్నవారు చిక్కుడుమంగా కోడెపార్వతి గో వాసం జయమ్మ బొడ్డు నాగసుధ యలం లలిత అడ్డం సరిత అరుణ నాగమ్మ సరోజన సమ్మక్క రాధ తదితరులు పాల్గొన్నారు,



# కోటగుళ్లను సందర్శించిన జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్

**భూపాలపల్లి (గణపురం ) నవంబర్ 16 ( డిడి 9 వార్త)**
ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) ఏదులాపురం శ్రీనివాస్ చారి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట లాయర్ రమేష్, జర్నలిస్టులు జాలిగం రాజు, వివేకానంద తదితరులు ఉన్నారు.




# సర్వ సమానత్వమే బీఎస్పీ లక్ష్యం

- **సర్వ సమానత్వం కోసం ఉద్యమిస్తున్న పార్టీ బీఎస్పీ**
- **బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే బహుజన జాతుల అభివృద్ధి సాధ్యం**
- **బీఎస్పీ లో పడిగల వెంకటేశ్వర్లు చేరడం బహుజన ఉద్యమ అభివృద్ధికి దోహదం**
- **బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్**

**చర్ల, నవంబర్ 16 (డిడి 9 వార్త)**
చర్ల మండల కేంద్రంలోని బీఎస్పీ సమావేశానికి పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండాచరణ్ హాజరయ్యారు ఈ సందర్భంగా పడిగల వెంకటేశ్వర్లు బీఎస్పీ పార్టీలో చేరారు. కొండా చరణ్ పడిగల వెంకటేశ్వర్లును పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పడిగల వెంకటేశ్వర్లు పార్టీ లోకి రావడం మంచి శుభ పరిణామమని అన్నారు. పడిగల అయనకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. పడిగల బీఎస్పి లో చేరడం బహుజన చైతన్యానికి నిదర్శనమని ఈ చేరిక బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల ఐక్యతకు ఎంతగానో దోహదపడుతుందని సర్వజనహితాయ సర్వజన సుఖాయ అనే నినాదంతో సమాజంలో ఎవరు ఎంతో వారికి అంత వాటా దక్కాలి అనే నినాదంతో లక్ష్యంతో వెంకటేశ్వర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే భద్రాచల నియోజకవర్గ బహుజన జాతుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సర్వ సమానత్వం కోసం పనిచేస్తున్న బీఎస్పీ నాయకత్వానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.చర్ల మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీఎస్పీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో చెన్నం మోహన్, ఎస్కే జహీరుద్దీన్ భాష, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# భగవాన్ బిర్స ముండా 150 జయంతి సందర్భంగా వాలీబాల్ క్రీడలు ప్రారంభం

**మంగపేట, నవంబర్ 16డీడీ9వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలో లక్ష్మినర్సాపురం గ్రామం లో భగవాన్ బీర్స ముండా 150వ జయంతి జిల్లా క్రీడా కన్వీనర్ సొలం సాయిబాబు ఆధ్వర్యంలో క్రీడాలను ముప్పై రెండు జట్లు ఆటకు వచ్చాయి సందర్భంగా గెలుపు ఓటములు సహజం గెలుపు ఒక్క పునాదిగా అనుకోని గెలిచి బహుమతిని పొందే విదంగా ఆటలు ఆడాలి ప్రారంభించిన కుల సంఘాలు ఆదివాసీ ఎమ్మార్పియస్ జిల్లా మండల నాయకులు హాజరై వాలీబాల్ క్రీడాలని ప్రారంభించిన రు మద్దెల అంజయ్య ఆదివాసీ ఉద్యోగుల ప్రధానకార్యదర్శి పోదేం నాగేష్ తుడుందెబ్బ వర్కింగ్ ప్రసిడెంట్ గుగ్గిళ్ల సురేష్ అంబెడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మద్దెల వెంకటేష్ ములుగు జిల్లా కార్యదర్శి కిరణ్ మై భారత బ్లాక్ ములుగు జిల్లా కన్వీనర్ కొమురం పుల్లారావు తుడుందెబ్బ మండల ప్రధానకార్యదర్శి మద్దెల సమ్మక్క రాజేందర్ ఆదివాసీ గాయని రచయిత ఇట్టి కార్యక్రమం లో క్రీడా జిల్లా కన్వీనర్ సొలం సాయిబాబు పిటిలు కొమరం రవి ఇర్ప శ్రవణ్ కొమరం నిరాజ్ అర్జున్ కొమురం శివాజీ పాల్గొన్నారు.

# హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం

**డిడి 9 వార్త, ములుగు బ్యూరో :**

జవహర్‌నగర్ టైప్-IV మోడల్ స్కూల్ హాస్టల్‌లో మౌలిక వసతులు సరైన విధంగా అందుబాటులో లేవని విద్యార్థులు ధర్నా చేసిన నేపథ్యంలో, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఈ రోజు హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు, సిబ్బంది, స్థానిక అధికారులు మరియు హాస్టల్ నిర్వాహకులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు.

సందర్శన సందర్భంగా భోజనం నాణ్యత, హాస్టల్ శుభ్రత, పరిశుభ్రతా పరికరాల లభ్యత, తాగునీటి సదుపాయాలు, బాత్రూమ్‌టాయిలెట్ సౌకర్యాలు, లైటింగ్ మరియు ఇతర మౌలిక వసతులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకున్నట్లు స్పష్టమైన ఆధారాలు లభించడంతో సంబంధిత కేర్‌టేకర్ కవిత, జ్యోతి మరియు వాచ్‌వుమెన్ అంజలి లను తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఆయన ప్రకటించారు.




హాస్టల్ పరిసరాల శుభ్రతపై విద్యార్థులు చేసిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు మండల తహసీల్దార్ గిరిబాబు సహకారంతో శుభ్రపరిచే పనులను అత్యవసరంగా చేపట్టించారు.

మరియు విద్యార్థుల శీతాకాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని హాస్టల్‌లో గీజర్లను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. గీజర్ల ఇన్స్టాలేషన్‌తో పాటు ప్లంబింగ్ పనులన్నీ రెండురోజుల్లో పూర్తయ్యే విధంగా కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ కు తక్షణ సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.

హాస్టల్‌లో తగినంత లైటింగ్ లేని అంశంపై వెంటనే స్పందించిన డీఈఓ అవసరమైన ఎలక్ట్రికల్ మరమ్మత్తులు పూర్తి చేసి, అదనపు లైటింగ్‌ను ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న మిగతా సమస్యలను కూడా గుర్తించి, అన్ని మౌలిక వసతులను వారంలోపున పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యా వాతావరణం అత్యంత ప్రాధాన్యమని డీఈవో స్పష్టం చేస్తూ—హాస్టల్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని కూడ సహించబోమని, విద్యార్థుల సంక్షేమం కోసం మరింత బలమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వారి వెంట వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, జి సి డి ఓ రజిత మరియు స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ ఉన్నారు.

# మంథని కోర్టుకి ఇంచార్జ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా చెలికల పద్మజ

**డిడి9వార్త/రామగుండం నవంబర్ 16:**



గోదావరికిని లో అసిస్టెంట్ సెషన్స్ కోర్టు లో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వర్తిస్తున్న చెలికల పద్మజ గత కొన్ని నెలలుగా అడిషనల్ జిల్లా కోర్టు గోదావరిఖని లో ఇంచార్జ్ ఆడిషన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్నారు తేది 15/11/2025 రోజున డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వారు Proc. No. 167/12/2020 ప్రకారం చెలికల పద్మజ ని అసిస్టెంట్ సెషన్స్ కోర్టు మంథని కోర్టుకి ఇంచార్జీగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన పద్మజ కోర్టులోః ప్రభుత్వం తరపున కేసులు వాదించనున్నారు. తన నియామకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్బా బు, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, టీపీపీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాశ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కారుణ్య నియామక పత్రాలను అందుకున్న 29మంది ఆర్ జి 2ఏరియా అభ్యర్థులు

**డిడి9వార్త/రామగుండంనవంబర్ 16:**

కొత్తగూడెం లో మెగా జాబ్ మేలా లో భాగంగా ఈ రాజు సింగరేణి వ్యాప్తంగా 374మంది అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్లు అందజేసిన కొత్తగూడెంఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, సింగరేణి సంస్ద సీ&ఎం డి శ్రీ ఎన్ బలరామ్, కొత్తగూడెం కలెక్టర్ శ్రీ జితేష్ వి పటేల్, కొత్తగూడెం ఎస్ పి శ్రీ రోహిత్ రాజు, డైరెక్టర్ పా శ్రీ గౌతమ్ పోట్రో, సింగరేణి డైరెక్టర్లు, యూనియన్ ప్రతినిధులు శ్రీ సీతారామయ్య, శ్రీ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెంరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో వివిధ కార్పొరేట్ ఏరియా జనరల్ మేనేజర్లు, అధికారులు మరియు కారుణ్య నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు మరియు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు



# వామపక్షాలు ఏకమైతేనే ప్రజా హక్కుల సాధన — సిపిఐ నేతలు

- **ప్రజా స్వామ్య బద్ధంగా హక్కుల సాధన కోసం పోరాడాలి...త్యాగాలు కమ్యూనిస్టులవి భోగాలు మతోన్మాదులవి**
- **సిపిఐ వందేళ్ల ముగింపు సభను విజయవంతం చేయాలి . సిపిఐ నేత చాడా వెంకట్ రెడ్డి**




**పెద్దపల్లి,నవంబర్ 16(డీడీ9 వార్త):**

దేశంలో ప్రజా, కార్మిక వర్గాల హక్కుల సాధన కోసం మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జోడేఘాట్-భద్రాచలం బస్ యాత్ర ఆదివారం గోదావరిఖని చేరుకుంది. గంగానగర్ వద్ద సిపిఐ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు బస్ జాతాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీగా ప్రధాన చౌరస్తా చేరి నాయకులకు పూలదండలు వేసి సన్మానించారు.

**ఈ సందర్భంగా చాడా వెంకట్ రెడ్డి, తక్కళ్ళపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ...**

మావోయిస్టులు, వామపక్ష పార్టీలు విడివిడిగా పోరాటాలు చేయడం వల్ల ప్రజలపై, కార్మికులపై మతోన్మాద శక్తులు విరుచుకుపడుతున్నాయని, "త్యాగాలు కమ్యూనిస్టులవి... భోగాలు మతోన్మాదులవి" అని వ్యాఖ్యానించారు. వందేళ్ల సిపిఐ పిలుపుతో వామపక్ష శక్తులన్నీ ఒక వేదికపైకి రావాలని సూచించారు.

సిపిఐ స్థాపన నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరణ పొందిందని, నిజాం పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ ఉద్యమం-సాయుధ పోరాటాల్లో పార్టీ పాత్ర అపారమని పేర్కొన్నారు. సింగరేణి బెల్ట్‌లో కార్మిక సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలను స్మరించారు. 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సిపిఐ వందేళ్ల ముగింపు సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, దేశాన్నికార్పొరేట్ వర్గాలకు తాకట్టు పెట్టడం, ధరలు పెరుగుతున్నా స్పందించకపోవడం, హిందుత్వ అజెండాతో పాలన సాగించడం, అడవుల్లో నక్సలైట్ నాయకులపై న్యాయేతర చర్యలు, ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం, నిరుద్యోగం పెరగడం, ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణ వంటి అంశాలను నాయకులు తీవ్రంగా విమర్శించారు. ప్రశ్నించే గళాలను అర్బన్ నక్సలైట్ పేరుతో అరెస్టు-ఎన్‌కౌంటర్లు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం అధ్యక్షత వహించారు. రాష్ట్ర నాయకులు కలవేణి శంకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్, తెప్రనమ అధ్యక్షులు పల్లె నరసింహ, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజు, మహిళా నాయకురాలు మడికొండ ఓదెమ్మ, ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ నాయకులు, సిపిఐ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# హలో మాల-ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- **జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య.**



**మంగపేట, నవంబర్ 16డీడీ9వార్త**

ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ములుగు నియోజకవర్గం ఇన్చార్జి జనగాం రవీందర్ అధ్యక్షతన, హలో మాలచలో ఢిల్లీ పోగ్రాం కి ములుగు జిల్లా ఇంచార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం "ఛలో ఢిల్లీ" కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. జాతీయ మాల మానాడు తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదంలోకి వచ్చిన రోజు నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని పౌరులకు హక్కులు మరియు దేశ ప్రజలందరికీ, ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని కల్గించిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలలోనే ఎక్కడ లేని విధంగా, మహిళలకు, పురుషులతో సమానమైన హక్కులను కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ , ఈ దేశానికి సుస్థిర మహోత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు వారి హక్కులకు భంగం కల్పిస్తూ పాల్పడుతున్నారు.ఉదాహరణకి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయ్ పై సుప్రీం కోర్ట్ లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితులకే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. అదేవిధంగా మాల జాతికి ఏ సమస్య వచ్చినా వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు చారిత్రాత్మకంగా సుమారు 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసి ముగింపు రోజు 10 లక్షల మందితో మహాసభ జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవడం జరిగింది, అదేవిధంగా మొన్నటికి మొన్న మాలల, అనుబంధ కులాల విద్య ఉపాధి అవకాశాలను Go. 99 ద్వారా తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే జీవో నెంబర్ 99 ని సవరించి రోస్టర్ విధానాన్ని సవరించాలని రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది. పై విధంగా మాలలకు మరియు దళితులకు ఏ సమస్య వచ్చినా అంబేద్కర్ వారసులుగా ముందుంటూ జాతీయ మాలమహానాడు రాష్ట్రస్థాయిలోనే కాదు ఢిల్లీ వీధుల్లో సైతం నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకొని ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాజ్యాంగ హక్కుల సాధన సభ ద్వారా పలు డిమాండ్స్ తో నవంబర్ 26వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించుకోవడం జరుగుతుంది, కాబట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాలలు, మాల అనుబంద కులాల మరియు దళిత నాయకులు, మేధావులు, విద్యార్థి నాయకులు,కార్యకర్తలు ,పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాదరి రాంబాబు, జిల్లా నాయకులు కాళ్ళ రామకృష్ణ,తోగరు అశోక్, రఘు, దంద్రే శంకర్, ఊళ్లేరావు శ్రవణ్ కుమార్ మరియు మంగపేట మండల అధ్యక్షులు మంచాల నాగేంద్ర కుమార్, వెంకటాపూర్ మండల నాయకులు కుక్కల నారాయణ, నారామల్ల సారంగపాని తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా?

- **జూబ్లీహిల్స్ గెలుపుపై బిఆర్ఎస్ సవాల్**
- **బిఆర్ఎస్ యువ నాయకులు వావిలాల కిషోర్ కుమార్**

**ఏటూరునాగారం, నవంబర్ 14(డిడి9 వార్త)**

ఏటూరునాగారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వావిలాల కిషోర్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం కూటమి అధికారాన్ని దుర్వినియోగం చేసి గెలిచిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే కనీసం డిపాజిట్ కూడా దక్కే అవకాశం లేదు" వావిలాల కిషోర్ కుమార్ అన్నారు.

**కూటమి గెలుపుపై విమర్శనాస్త్రాలు**

మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూటమి గెలుపు కేవలం అధికార దుర్వినియోగం వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. భారీ ప్రచారం, స్వల్ప మెజారిటీ: 8 పార్టీలు, 14 మంది మంత్రులు, 67 మంది ఎమ్మెల్యే/ఎమ్మెల్సీలు, 27 మంది కార్పొరేషన్ చైర్మన్లు, 30 మంది కాంగ్రెస్ నాయకులు, 4,500 మంది కార్యకర్తలు 22 రోజులు ప్రచారం చేసినా కేవలం 25,000 ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చిందని, ఇది సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఈ కూటమికి ఓటు వేయరనేందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాల బెదిరింపు: రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఈ ఎన్నికల్లో ప్రచారం చేసి, తమ అభ్యర్థి గెలవకపోతే సంక్షేమ పథకాలు, బియ్యం కూడా ఇవ్వమని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి కూటమి గెలిచిందని ఆయన ఆరోపించారు. మీడియా ప్రచారంపై విమర్శలు: కాంగ్రెస్ పార్టీ మీడియాలో ₹ 50 కోట్లు ఖర్చు పెట్టి అడ్వర్టైజింగ్ చేసుకున్నంత మాత్రాన ఒంటరిగా గెలిచే అవకాశం లేదని అన్నారు.

**కాంగ్రెస్ పార్టీకి సవాల్**

కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా గెలిచే దమ్ముంటే" అంటూ వావిలాల కిషోర్ కుమార్ ఒక సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి, ఉప ఎన్నికల్లో గెలిచి తమ సత్తా నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

**హామీల అమలుపై నిలదీత**

ఈ సందర్భంగా కాంగ్రెస్ కూటమి ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా:

మహిళలకు ₹ 2,500

పెండ్లి కూతురుకు తులం బంగారం

నిరుద్యోగ భృతి



వృద్ధాప్య పింఛన్ ₹ 4,016

రూపాయలు తక్షణమే చెల్లించాలని కోరారు.

తెలంగాణలో కాంగ్రెస్ భవిష్యత్తు

కాంగ్రెస్ పార్టీ ఇటీవలే బీహార్‌లో 61 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసి కేవలం 2 స్థానాలకే పరిమితమైందని గుర్తు చేశారు. రాబోయే 2 సంవత్సరాల తరువాత తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడానికి సిద్ధంగా ఉన్నారని వావిలాల కిషోర్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

# వాహనాలు అందజేత

**వాజేడు నవంబర్ 16 (డీడీ9 వార్త):**

ఆదివారం వాజేడు మండలం ఏడ్చేర్లపల్లి కొత్తూరు మరియు ఎస్సి కాలనీ గ్రామాల్లో, గౌరవ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యుల ప్రోత్సాహంతో అలిమ్కో సంస్థ అందించిన మూడు చక్రాల వాహనాలు మరియు వీల్‌చేర్లు అర్హులైన దివ్యాంగులకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ మహేందర్, ఏడ్చేర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వాసం మల్లీశ్వరి చేతుల మీదుగా లబ్ధిదారులకు సహాయ పరికరాలు అందజేశారు.

లబ్ధిదారులు:

- కర్నె అఖిల్
- మంచిర్ల రాకేష్
- నక్క మేవాలాల్

గౌరవ మంత్రివర్యులకు, అలిమ్కో సంస్థ ప్రతినిధులకు లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్, మాజీ సర్పంచ్ వాసం మల్లీశ్వరి, ఆశ వర్కర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రశంసలు

**భద్రాచలం (నవంబర్ 16):**

భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను చూపరులకు అద్భుతంగా కనువిందు చేసేలా ఉందని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రశంసించారు. విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న మ్యూజియం చాలా అందంగా ఉందని ఆయన అన్నారు. శనివారం రాత్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనం అనంతరం ఐటీడీఏ హౌసింగ్ గెస్ట్ హౌస్‌కు వెళ్తూ మార్గ మధ్యంలో విద్యుత్ కాంతుల్లో వెలుగొందుతున్న మ్యూజియంను ఆయన బయట నుంచే వీక్షించారు. సమయం లేనందున మ్యూజియాన్ని సందర్శించలేకపోయానని, అయితే త్వరలో కుటుంబ సభ్యులతో వచ్చి తప్పకుండా చూస్తానని మంత్రి తెలిపారు.

**సంక్షేమ పథకాలపై సమీక్ష:**

అనంతరం హౌసింగ్ గెస్ట్ హౌస్‌లో ఐటీడీఏ పీవో (ప్రాజెక్ట్ ఆఫీసర్) మరియు యూనిట్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజనులకు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్య, వైద్యం, వ్యవసాయం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొని అర్హులైన ప్రతి ఒక్క గిరిజనుడికి పథకాలు అందించాలని, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.



**ఉత్తమ మ్యూజియంగా అవార్డు:**

ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంత్రికి గిరిజన మ్యూజియానికి సంబంధించిన మెమొంటోను అందజేశారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈ మ్యూజియం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ మ్యూజియంగా అవార్డును అందుకుందని తెలిపారు. పర్యాటకులను మరింతగా ఆకర్షించడానికి మ్యూజియాన్ని మరింత హంగులతో, అధునాతన సౌకర్యాలతో మెరుగుపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో టి.సి.ఆర్.టి.ఐ. డైరెక్టర్ సముద్రాల, అసిస్టెంట్ డైరెక్టర్ పి.వి. పద్మ, సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, ఏ.వో. సున్నం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోఆర్డినేటర్2 నియామకాన్ని రద్దు చెయ్యాలి

- **టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి.. పల్లె నాగరాజు**



**ఏటూరునాగారం,నవంబర్ 16డీడీ 9వార్త**

ములుగు విద్యాశాఖలో నిబంధనలకు విరుద్ధంగా నియమించిన కోఆర్డినేటర్2 (ఏ ఎంఓ ) నియామకాన్నీ రద్దు చెయ్యాలని తెలంగాణ ప్రోగ్రెసీవ్ టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అక్టోబర్ 10 వ తారీఖునాడు డీఇఓ తో జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశంలో కోఆర్డినేటర్ 2 గా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు అవకాశం కలిపించాలని, వారు ఆసక్తి చూపించని యెడల దరఖాస్తు చేసుకున్న స్కూల్ అసిస్టెంట్ లో సీనియార్టీ ప్రాతిపదికన అవకాశం కల్పించాలని అన్ని సంఘాల బాధ్యులు జిల్లా విద్యాశాఖ ధికారికి సూచించడం జరిగింది. కానీ ఉపాధ్యాయ సంఘాల నాయకుల సూచనలను పక్కన పెట్టి కోర్డినేటర్ 2 నియామకం చేపట్టడం జరిగింది అన్నారు. ఇది ఉపాధ్యాయ సంఘాల నాయకులను అవమానించడమే అవుతుందన్నారు. కోఆర్డినేటర్ 2నియామకాన్ని రద్దు చేసి మళ్ళీ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించి అందరి నిర్ణయం మేరకు కోఆర్డినేటర్ 2 నియామకం విషయంలో నిర్ణయం తీసుకోవాలన్నారు.

## జిడికే–11 ఇంక్లైన్ గనిని సందర్శించిన జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ బృందం

- **గనిలో పని విధానాలు, ఉద్యోగుల పరిస్థితులు పరిశీలించిన ఎన్.సి.ఎస్.సి చైర్‌పర్సన్ కిషోర్ మక్వాన**
- **ఎస్సీ ఉద్యోగుల సమస్యలపై కమిషన్ ఆరా**
- **ఆర్జీ–1, ఆర్జీ–2 ఏరియా ఎస్సీ అసోసియేషన్లతో ఎన్.సి.ఎస్.సి చర్చలు**
- **బొగ్గు తవ్వకాల పద్ధతులపై కమిషన్‌కు జీఎం లలిత్ కుమార్ వివరణ**

**పెద్దపల్లి,నవంబర్ 16(డీడీ9 వార్త):**

సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిడికే-11 ఇంక్లైన్ గనికి జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (ఎన్.సి.ఎస్.సి) చైర్‌పర్సన్ కిషోర్ మక్వాన, సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, శ్లవకుష్ కుమార్, సెక్రటరీ గూడె శ్రీనివాస్, హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ డైరెక్టర్ సునీల్ కుమార్, ఎస్. సి.సి.ఎల్ డైరెక్టర్ (ఈఅండ్ఎం) తిరుమల్ రావు మంగళవారం ప్రత్యేకంగా సందర్శించారు. ఆర్జీ-1 ఏరియా జీఎం లలిత్ కుమార్ బృందానికి ఘన స్వాగతం పలికారు. మొదటగా గని ఆవరణలో ఆర్జీ-1, ఆర్జీ-2 ఏరియాలకు చెందిన ఎస్సీ అసోసియేషన్ సభ్యులతో ఎన్.సి.ఎస్.సి ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రమోషన్ల అంశాలు తదితర విషయాలను ఈ సందర్భంగా కమిషన్ ప్రతినిధులకు తెలియజేశారు. తరువాత చైర్‌పర్సన్ కిషోర్ మక్వాన, సభ్యులు, అధికారులు చైర్ కార్ ద్వారా జిడికే-11 భూగర్భ గనిలోని 2 సీం 32 లెవల్ వరకు వెళ్లి గని పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఉద్యోగుల పని విధానాలు, బొగ్గు తవ్వకాలు, భద్రతా చర్యలపై జీఎం లలిత్ కుమార్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ కవిత నాయుడు, జిడికే-11 గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్, గని మేనేజర్ అండ్ సియంఓఐఏ అధ్యక్షుడు బి. మల్లేశం, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, దొంత వెంకటేశ్వర్లు

ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3 ఏరియాల ఎస్సీ లైజన్ ఆఫీసర్లు,

ఆరేపల్లి హరీష్ —— ఆర్జీ-1 ఎస్సీ అండ్ ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు,జనగామ నర్సయ్య —— ఆర్జీ-1 ఎస్సీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు

బీసీ అసోసియేషన్ ఉద్యోగుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు రూ. 25 లక్షలు ఎంపీ నిధుల నుండిఏర్పాటు చేస్తా

- **రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**




**మధిర ఆర్సీ,నవంబర్ 16, (డీడీ9 వార్త):**

మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు ఎంపీ నిధుల నుంచి 25 లక్షలు రూపాయలను ఏర్పాటు చేయనున్నట్లు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. ఆదివారం మధిర మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో దేవ భక్తిని సత్య నారాయణ మామిడి తోటలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్తీకమాస మన సమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్నూరు కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు, ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన ఖమ్మం ,హైదరాబాద్ లో కార్యాలయాలను సంప్రదిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.మున్నూరు కాపులు ఉన్నతంగా ఎదిగేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు.మున్నూరు కాపులు కలిసి మెలిసి ఉంటూ మిగతా కులాలను గౌరవిస్తూ ముందుకు ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన కోసం కృత్యాలన్నారు.పిల్లలను చదివించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని తెలిపారు.అమెరికాలో కూడా మున్నూరు కాపులు మీటింగులు ఏర్పాటు చేసుకునే స్థాయిలో బలంగా ఉన్నారని తెలిపారు. మున్నూరు కాపు క్యాలెండర్ను ఆవిష్కరించారు. అదేవిధంగా సివిఆర్ చిట్స్ అధినేత చెరుకూరి వెంకటేశ్వరరావు అందజేసిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. అతిధులు మెరిట్ విద్యార్థులు వివిధ రంగాలలో నిష్ణాతులను జ్ఞాపికలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు ఆకుల గాంధీ , రంగశెట్టి కోటేశ్వరరావు వాసం శెట్టి కోటేశ్వరరావు సూరంశెట్టి కిషోర్ , సూరం శెట్టి నాగభూషణం, బండారు నరసింహారావు రామ్ శెట్టి నాగేశ్వర రావు రామకోటేశ్వరరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, కొూరి రాఘవరావు తిరువేదుల వెంకటేశ్వర్లు, ఆళ్ల కృష్ణ, కోలగాని శ్రీనివాసరావు, తోట నరసింహారావు భూసా కోటేశ్వరరావు ,ధని శెట్టి శ్రీనివాసరావు, శాఖమూడి రంగారావు, మిక్కినేని కృష్ణ, జింకల కోటేశ్వరరావు, గుర్రం సురేష్, చిన్న వెంకటేశ్వరరావు, దేవి శెట్టి కృష్ణ, వీరంశెట్టి సీతారామయ్య, లంకమల్ల నాగేశ్వరరావు, ధని శెట్టి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి బానోతు కొండ

**బోనకల్,నవంబర్ 16,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని గిరిజన కాలనీలో వెంకటేశ్వర్లు బాలమ్మ ల వివాహం జరిగి ఆదివారం రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ హాజరయ్యి శివ తిరుపతమ్మ దంపతులను ఆశీర్వదించారు. సందర్భంగా కొండ మాట్లాడుతూ నూతనంగా పెళ్లి అయిన జంట కొత్త జీవితానికి ఆహ్వాన పలుకుతూ ప్రేమానురాగాలతో జీవించాలని, కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి సంసార జీవితాన్ని చక్కగా ముందుకు కొనసాగించాలని సూచించారు. నూతన వధూవరును ఆశీర్వదించిన వారిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గూగులోత్ నాగేశ్వరావు,మూవీ,టీవీ ఆర్టిస్ట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ,బోనకల్ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్,యోగి శ్రీనివాస్,గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయల ధరలు అవకాశం నడుపతున్నా..

- **సామాన్యుడి బడ్జెట్‌పై భారీ భారం..**

**పినపాక/నవంబర్ డి డి 9 వార్త**

మణుగూరు, పినపాక , కరకగూడెం ప్రాంతంతో పాటు జిల్లాలోని పలు మార్కెట్లలో కూరగాయల ధరలు రోజురోజుకీ ఆకాశాన్ని అంటుతున్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, రవాణా వ్యయాల విపరీత పెరుగుదల, మధ్యవర్తుల అధిక లాభాల దాహం కారణంగా ధరలు నియంత్రణలోకి రావడం లేదు. సామాన్య ప్రజలు తమ రోజువారీ ఖర్చులను నిర్వహించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొద్దికాలంగా టమాటా, బంగాళాదుంప, వంకాయలు, చిక్కుడుకాయలు, గుమ్మడికాయ, పచ్చిమిర్చి వంటి అవసరమైన కూరగాయల ధరలు రెండింతలు పెరగడంతో గృహిణులు బడ్జెట్‌ను సర్దుబాటు చేయలేని పరిస్థితి నెలకొంది. ఒకవైపు పని చేసుకునే వర్గాల వారికి వేతనాలు పెరగకపోగా, మరోవైపు ప్రాథమిక అవసరాల ఖర్చులు పెరగడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని ఆవేదన



మార్కెట్‌కు వచ్చిన వినియోగదారులు “రోజూ కావాల్సిన కూరగాయలే కొనలేని పరిస్థితి. ధరలు తగ్గేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి” అంటూ తమ వేదనను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. వర్షాల లోపం, సరఫరా లోటు కూడా ధరల పెరుగుదలకి కారణమవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. మధ్యవర్తులు అధిక ధరలకు నిల్వ చేసుకోవడం, మార్కెట్‌లోకి సరఫరాను తగ్గించడం వంటి అంశాలు మరింత భారాన్ని పెంచుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. రైతుల దగ్గర తక్కువ ధరలకు కొనుక్కుని మార్కెట్‌లో రెట్టింపు ధరలకు అమ్ముతున్నవైనంపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం మార్కెట్‌లపై పర్యవేక్షణ పెంచి నిల్వదారులపై చర్యలు తీసుకోవాలని, రైతోబజార్లు, చౌకబజార్ల ద్వారా నేరుగా వినియోగదారులకు కూరగాయలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ధరల పెరుగుదలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సమర్థంగా పనిచేయాలని, కూరగాయల ధరలను సామాన్యుడికి అందుబాటులో ఉంచేలా తక్షణ చర్యలు తీసుకోవాలంటూ ప్రజల డిమాండ్ చేస్తున్నారు...

## పుట్టు వెంట్రుకలు కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**చింతకాని,నవంబర్ 16,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో జిడుగు గోపి నాగ మల్లేశ్వరి దంపతుల కుమారుడు సాయి వెంకటరమణ కుమార్తె చైత్ర పుట్టు వెంట్రుకల కార్యక్రమాన్నికి హాజరై చిన్నారులని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు,తన్నీరు పుల్లయ్య మండె పూడి కిషన్ రావు, తాళ్లూరి రమేష్, వజ్రాల వెంకటేశ్వర్లు,చిర్ర వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు.